

# చిలకలూరిపేట బస్టాండ్‌లో రచ్చ..



*అధికారుల నిర్లక్ష్యం!*

**పలుమార్లు ఆర్టీసీ డి.ఎం కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు?!**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 31:**

చిలకలూరిపేట: పట్టణంలో బస్టాండ్ ఆవరణలోని దుకాణదారులు,క్యాంటీన్ నిర్వాహకుల మధ్య గత ఆరు నెలలుగా జరుగుతున్న వివాదాలు తారాస్థాయికి చేరాయి. మొదట ఒకరినొకరు దూషించుకోవడం,నిన్నటి నుంచి భౌతిక దాడులకు దిగడం వలన పరిస్థితి విషమించింది.అధికారులు ఈ సమస్యను పట్టించుకోకపోవడంతో భవిష్యత్తులో మరింత తీవ్ర పరిణామాలు చోటు చేసుకునే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వివాదానికి కారణం: "ఏం అమ్మాలో తెలియని పరిస్థితి"**

బస్టాండ్ ఆవరణలోని క్యాంటీన్లు,ఇతర దుకాణాల మధ్య తరచు వాగ్వాదాలు జరుగుతున్నాయి.ఒకరు అమ్మాల్సిన వస్తువులను మరొకరు అమ్ముతున్నారని, దీనివల్ల తమ వ్యాపారానికి నష్టం వాటిల్లుతోందని దుకాణదారులు ఆరోపిస్తున్నారు.ఈ విషయమై ఆర్టీసీ డీఎంకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు పేర్కొంటున్నారు.

**మాటల యుద్ధం నుంచి దాడుల వరకు...**

గత ఆరు నెలలుగా కొనసాగుతున్న ఈ వివాదంలో మొదట పరస్పర దూషణలు జరిగాయి. అయితే నిన్న పరిస్థితి చేయిదాటి భౌతిక దాడుల వరకు వెళ్లింది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నాయి.దీంతో ఈ పంచాయతీ పోలీస్ స్టేషన్‌కు చేరింది. ఇరువర్గాల వారు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నట్లు సమాచారం.

**అధికారుల పర్యవేక్షణ లోపంపై విమర్శలు**

ఈ సమస్య తీవ్రతరం కావడానికి అధికారుల పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్టీసీ అధికారులు, ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి సారించకపోతే భవిష్యత్తులో మరింత అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**దుకాణదారుల విజ్ఞప్తి: "అగ్రిమెంట్ల ప్రకారం చర్యలు తీసుకోండి"**

దుకాణదారులకు ఇచ్చిన అగ్రిమెంట్ల ప్రకారం ఎవరు ఏ వస్తువులు అమ్ముకోవచ్చో స్పష్టమైన మార్గదర్శకాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని దుకాణదారులు కోరుకుంటున్నారు. ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.లేదంటే ఈ చిన్నపాటి వివాదాలు మరింత పెద్దవిగా మారే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి మీద, కఠిన మైన చర్యలు తీసుకుంటాం -ఎస్పీ సతీష్ కుమార్

**పెన్ పవర్, గుంటూరు, జులై.31**

రాత్రి 10:30 గంటల నుండి 11:30 గంటల వరకు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నగరంలోని ఈస్ట్, వెస్ట్ మరియు సౌత్ పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలోని 08 ప్రాంతాల్లో ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ తనిఖీలకు 07 మంది డీఎస్పీలు, 12 మంది సీఐలు, 16 మంది ఎస్సైలు, మరియు 120 మంది పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 155 మంది సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీలు నిర్వహించిన ముఖ్య ప్రాంతాలు. కమ్యూనిస్టు బొమ్మ సెంటర్ చుట్టుగుంట సెంటర్ చిల్లీస్ సెంటర్ గుజ్జనగుండ్ల సెంటర్ మొదలైన ప్రదేశాలు సిమ్స్ కాలేజీ సెంటర్ మదువన్ హోటల్ వద్ద,పొన్నూరు రోడ్డు ఈ తనిఖీలలో ప్రధానంగా ఈ క్రింది విషయాలపై దృష్టి పెట్టారు. వాహనాల అస్తవ్యస్త పార్కింగ్ మైనర్ డ్రైవింగ్ . రాష్ డ్రైవింగ్ . బైక్ రేసింగ్ ట్రిపుల్ రైడింగ్ నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపించడం హెల్మెట్ లేకుండా వాహనాలను నడిపించడం. మద్యం సేవించి వాహనం నడపడం తనిఖీలను ఎస్పీ స్వయంగా పర్యవేక్షించి, పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి మీద, అలాగే రాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్ వంటి ఘటనలపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలనీ, ట్రాఫిక్ నియమాలను గౌరవించాలనీ ఎస్పీ కోరారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న అధికారులు. అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు , డీఎస్పీ అబ్దుల్ అజీజ్ (ఈస్ట్), డీఎస్పీ అరవింద్ (వెస్ట్), డీఎస్పీ శ్రీ శివాజీ రాజు (సీసీఎస్), డీఎస్పీ రమేష్ (ట్రాఫిక్), డీఎస్పీ భానోదయ గారు (సౌత్), డీఎస్పీ శ్రీనివాస రెడ్డి (విమెన్స్ పీఎస్), డీఎస్పీ ఏడుకొండల రెడ్డి (ఏఆర్), అలాగే పలువురు సీఐలు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# పేయింగ్ గెస్ట్ జగన్ పెయిడ్ రాజకీయాలతో రాష్ట్రప్రగతిని అడ్డుకుంటున్నాడు

**-ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల బృందం చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతాన్నితట్టుకోలే, జగన్ పరామర్శల పేరుతో దుష్ప్రచారం చేస్తున్నాడు. : ప్రత్తిపాటి**

**-ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలన్న తనపన్నాగాలు అమలుకావడం లేదన్న అసూయ, అక్కసు జగన్ లో స్పష్టంగా కనిపిస్తోంది**

**-జగన్ భ్రష్టుపట్టించిన విద్యారంగాన్ని సంస్కరించి, దేశానికే ఆదర్శంగా నిలపాలన్న పట్టుదలతో లోకేశ్ పనిచేస్తున్నారు**

**-రూ.50లక్షల ఎంపీ నిధులతో నిర్మించే తరగతిగదుల నిర్మాణానికి**

**-శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ.**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 31:**

చిలకలూరిపేట : పరామర్శలు, పలకరింపుల ముసుగులో రాష్ట్రంలో అలజడులు రేపి, శాంతిభద్రతల సమస్యలు సృష్టించి పెట్టుబడులు రాకుండా చేయాలన్న తన పన్నాగాలు పారడం లేదన్న అక్కసు, అసూయ జగన్ లో కనిపిస్తోందని, ఆ ద్వేషంతోనే ఆయన ప్రభుత్వంపై, పోలీస్ వ్యవస్థపై అభాండాలు వేస్తూ, దుష్ప్రచారం చేస్తున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఆర్.వీ.ఎస్.సీ.వీ.ఎస్ హైస్కూల్ నందు రూ.50లక్షల ఎంపీనిధులతో నిర్మించ తలపెట్టిన 3వ తరగతి క్లాస్ రూమ్స్ నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజతో కలిసి ప్రత్తిపాటి గురువారం శంఖుస్థాపన చేశారు.

**విద్యార్థుల ప్రతిభాసామర్థ్యాలను గుర్తించి విద్యాభ్యాసం చేయండి**

శంఖుస్థాపన అనంతరం పాఠశాలలోని తరగతి గదుల్ని ప్రత్తిపాటి, కృష్ణతేజ పరిశీలించి ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు చిత్తశుద్ధిలోపం లేకుండా పనిచేయాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వారికి సూచించారు. ప్రతి విద్యార్థి మేధస్సు, ప్రతిభాసామర్థ్యాలను జాగ్రత్తగా పసిగట్టి, వారు గ్రహించే విధంగా సరళతరంగా విద్యాబోధన చేయాలన్నారు. నాడు-నేడు పేరుతో గతపాలకులు విద్యారంగాన్ని భ్రష్టుపట్టిస్తే, రాష్ట్ర విద్యావ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలపాలన్న సత్సంకల్పంతో లోకేశ్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారని ప్రత్తిపాటి చెప్పారు.

**తన దోపిడీకి సహకరించినవారిని కాపాడుకోవాలనే జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు**

అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రుల బృందం చేపట్టిన సింగపూర్ పర్యటన ఫలప్రదమైందన్నారు. రాష్ట్రంలోని అవకాశాలు, మానవ, ప్రకృతి వనరుల లభ్యతను పారిశ్రామికవేత్తలకు, సింగపూర్ ప్రభుత్వానికి వివరించడంలో ఏపీ ప్రభుత్వం విజయవంతమైందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబుచేస్తున్న కృషిని తట్టుకోలేకే జగన్,



నెలలో రెండుమూడుసార్లు పేయింగ్ గెస్ట్ లా రాష్ట్రానికి వచ్చి స్వార్థరాజకీయాలు చేస్తున్నాడన్నారు. పేయింగ్ గెస్ట్ చేస్తున్న పెయిడ్ రాజకీయాలను ప్రజలు నమ్మడం లేదన్న ప్రత్తిపాటి, ప్రభుత్వంపై ఆయన చేస్తున్న ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలేనన్నారు. కేవలం తన హయాంలో జరిగిన దోపిడీ, అవినీతిపై కూటమిప్రభుత్వం చేస్తున్న సమగ్ర విచారణను అడ్డుకోవాలి, తన దోపిడీకి సహకరించిన ప్రతి ఒక్కరినీ కాపాడుకోవాలన్న దురుద్దేశంతోనే జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, కంచర్ల కరుణ, కునల ప్రమీల, కొత్త కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు మైలవరపు శివానంద, బేతంచర్ల కోటేశ్వరరావు, మున్సిపల్ డి.ఈ రహీమ్, తదితరులున్నారు.

## రజక సత్రం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు



**పెన్ పవర్, గుంటూరు, జులై 31**

ఈరోజు రజక జనసేవ సంఘం సత్రం కమిటీ సభ్యులు అందరూ ఈరోజు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ఏ సమస్య అయినా పేదల ప్రక్షాళన నిలబడి అభివృద్ధి జయంగా పనిచేసే మా నాయకుడు ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సరం కాలంలో నియోజవర్గంలోనే కొన్ని వేల కోట్ల రూపాయలు వ్యాసించి అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు నడిపించగలిగిన నాయకుడు డైనమిక్ లీడర్ మా గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నజీర్ అహ్మద్ కి అసెంబ్లీ మైనార్టీ కమిటీ చైర్మన్గా ఎన్నికైన సందర్భంగా నశిర్ అహ్మద్ ని కలిసి అభినందనలు తెలపటం జరింగింది కలిసిన వారిలో సత్రం నెంబర్ సటు కనకారావు అధ్యక్షులుపొదిలి సత్రం నెంబర్ రమేష్ సత్రం ప్రెసిడెంట్ అంకమ్మరావు సత్రం నెంబరు వాసు సత్రం నెంబర్ మోహన్ కృష్ణ సత్రం నెంబర్ సాయి భాస్కర్ సత్రం నెంబర్ బాలచంద్ర సత్రం నెంబర్ రాజేష్ సత్రం నెంబరుభాస్కర్ సెక్రటరీ దుర్గాప్రసాద్ 51 వ డివిజన్ ప్రెసిడెంట్ బొంతల సాయి జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య సత్రం నెంబర్ నాగేశ్వరరావు.

## కర్లపాలెం పోలీస్ స్టేషన్‌కు రెడ్ క్రాస్ అభినందనలు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 31:**

బాపట్ల జిల్లాలో కర్లపాలెం పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపికైన సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు స్థానిక ఎస్ఐ రవీందర్ ని అభినందించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర జరిగిన కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్రాంచ్ వారు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ శాంతియుతమైన సమాజము, ఆరోగ్యవంతమైన సమాజానికి రెడ్ క్రాస్ కృషి చేస్తుందని, అందులో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుటలోనూ, దోపిడీ సొమ్ము రికవరీ లోను కర్లపాలెం పోలీస్ స్టేషన్ ఆదర్శంగా నిలిచిన అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రవీంద్ర ని రెడ్ క్రాస్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం రెడ్ క్రాస్ ప్రతినిధులు ఎం. పరమానంద కుమార్, పి. ధనుంజయ రావు, బి రాజేష్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి ఇన్వర్టర్‌ను బహూకరించిన "పట్టభద్రుల సంఘం"




**వేటపాలెం ,పెన్ పవర్,జూలై 31**

పట్టభద్రుల సంఘం" తరపున అధ్యక్షులు పత్తి వెంకట సుబ్బారావు వేటపాలెం గ్రామపంచాయతీకి గురువారం ఇన్వర్టర్ ను బహుకరించారు. సెక్రటరీ బాలిగ సురేంద్ర మరియు సిబ్బంది కరెంటు పోయినప్పుడు పంచాయతీ కార్యాలయంలో ఇంటి పనుల వివరములను ఆన్లైన్ చేయుటకు ఇబ్బందిగా ఉందని పత్తి వెంకటసుబ్బారావును కలవడం జరిగింది. వెంటనే స్పందించి "పట్టభద్ర సంఘం" తరపున 21000 రూ. ల ఇన్వర్టర్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేడు నూతనంగా నిర్మించిన ఆక్విడెక్ట్ ప్రారంభం

**పాల్గొననున్న రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్,ఆనంద బాబు.**

**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై, 32:**

భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు ఛానల్ కు, భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ పై రూ 10.75 కోట్ల తో నిర్మించిన చెప్తాను శుక్రవారం ప్రారంభించినట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ లు పాల్గొని ప్రారంభోత్సవం చేయనున్నట్లు వారు తెలిపారు.



# ప్రజలకిచ్చిన హామీల అమల్లో చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచారు

**అన్నదాతా సుఖీభవ, ఉచిత బస్సుప్రయాణం అమలుతో కొత్త శకం మొదలైనట్టే : ప్రత్తిపాటి**

**యువత జీవితాలు బాగుపడటం జగన్ కు ఇష్టం లేదు : ప్రత్తిపాటి**

**పట్టణంలోని పలువార్డుల్లో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రత్తిపాటి.**








**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 31**

రైతులకు అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం హామీల అమలుతో కూటమిప్రభుత్వ ప్రజారంజక పాలనలో నూతన శకం మొదలైందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా నెరవేర్చడంలో చంద్రబాబు దేశానికే ఆదర్శంగా నిలిచారన్న ప్రత్తిపాటి.. వైసీపీప్రభుత్వంలా అబద్ధపు వాగ్దానాలతో ప్రజల్ని మోసగించలేదన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి గురువారం పట్టణంలోని 33 వార్డులో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. పెట్టుబడులు, పరిశ్రమలతో యువత జీవితాలు బాగుపడటాన్ని జగన్ భరించలేకపోతున్నాడు చంద్రబాబు నాయకత్వంలో మంత్రులు బృందం చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతమైందన్న ప్రత్తిపాటి.. అక్కడి ప్రభుత్వం, ప్రముఖ కంపెనీలు, బడా పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సుముఖత వ్యక్తంచేశారన్నారు. చంద్రబాబు కృషి ఫలించి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి, యువతకు ఉద్యోగ,..ఉపాధి అవకాశాలు లభించడాన్ని జగన్ భరించలేకపోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. తన హాయాంలో జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నిర్వహణ అని చెప్పి యువతను మోసగించిన జగన్, చివరకు తన పార్టీ వారినే తన దోపిడీ రాజకీయాలకు వాడుకొని వదిలేశాడన్నారు. వాలంటీర్ వ్యవస్థకు చట్టబద్ధత లేకుండా చేసిన జగన్ చర్యతో 2లక్షల పైచిలుకు వైసీపీ కార్యకర్తలే తీవ్రంగా నష్టపోయారని ప్రత్తిపాటి చెప్పారు. పట్టణంలోని వార్డుల్లో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనుల్ని త్వరితగతిన పూర్తిచేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. కొత్త పింఛన్లు మంజూరయ్యే సమయానికి అర్హులను గుర్తించాలని, తల్లికి వందనం సాయం కూడా అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు , మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా , వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు , రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్ , పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, పంగులూరి వెంగళ రాయుడు , మున్సిపల్ డి.ఈ రహీం ,క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జులు, కౌన్సిలర్లు,వార్డు నాయకులు, పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## డ్రైనేజీ కాల్వకు మరమ్మత్తులు చేపట్టి రైతులను ఆదుకోవాలి -వరికూటి అశోక్ బాబు





**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై, 31:**

మండల కేంద్రమైన భట్టిప్రోలు నుండి గూడవల్లి గంగోలు వరకు ప్రవహించే మురుగు కాలువ(కనగాల అప్ ల్యాండ్) కు మరమ్మత్తులు చేపట్టి, మాగాణి భూమి రైతులను ఆదుకోవాలని వేమూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వరికూటి అశోక బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మురుగు కాలువ లో ఆయన పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు,రైతులతో కలసి జల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు కాలువ పూర్తిగా తూటి కాడ,గుర్రపుడెక్క ఆ కుతో అలుముకు ని ఉన్న నేపథ్యంలో గత 19వ తేదీన మురుగు కాలవను సందర్శించడం జరిగిందని, అప్పటినుండి కూటమి ప్రభుత్వం దాన్ని తొలగించేందుకు ప్రయత్నాలు చేయకపోవడంతో నేడు జల దీక్ష చేపట్ట వలసి వచ్చిందన్నారు. గత సంవత్సరం ఖరీఫ్ ప్రారంభంలో తేలికపాటి వర్షానికి మురుగు కాలువ పొంగి పొరలి బాగానే భూమిలోని పంట నేలపాలు సంవత్సర కాలం గడుస్తున్న కూటమి ప్రభుత్వం మరియు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు భట్టిప్రోలు అద్దేపల్లి కనగాల ఐలవరం గూడవల్లి గ్రామాలకు చెందిన రైతులకు చెందిన 2500 ఎకరాలు సక్రమంగా పంట చేతికి రావాలంటే ఈ కాలువను పూర్తిస్థాయిలో ఆధునికరించాలని ఆయన డిమాండ్ మురుగు కాలువలోని తూటికాడను గుర్రపు డెక్కన్ త్వరలో తొలగించని పక్షంలో మా పోరాటం ఉధృతం చేస్తామని ఆయన రైతులకు ఇందులో ఒరిగిందేమీ లేదని ఆయన ఇప్పటికైనా అధికారులు మురుగు కాలువ పై దృష్టి సారించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టి రైతులను ఆదుకొని పంట నష్టం లేకుండా సోలార్చన బాధ్యత వారిని అశోక బాబు హెచ్చరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక రైల్వే గేటు వద్దనున్న వైయస్సార్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న రేపల్లె డ్రైనేజీ డి ఇ వచ్చి మురుగు కాలువలోని తూటికాడ ను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చిన పిదప ధర్నాను విరమించారు. కార్యక్రమంలో భక్తుగోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు, కౌతరపు పద్మావతి, పడమట శ్రీనివాసరావు,గోపాలం రాము,దాసరి కిరణ్ బాబు,కుందేటి రమేష్, ఎం ఏ రెహమాన్, మండల కో-ఆప్షన్ సభ్యులు నబి,వేల్పూరి చిన్నారి,మద్దుల గిరి,కౌతరపు శ్రీనివాసరావు, వేల్పూరి నాగేశ్వరరావు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## కూతురి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తండ్రికి 10 సంవత్సరాల జైలు శిక్ష



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 31**


పల్నాడు జిల్లా నరసరావుపేట లో కూతురి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తండ్రికి 10 సంవత్సరాల జైలు శిక్ష పడిందని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐ పి ఎస్ గురువారం నాడు తెలిపారు.

నరసరావుపేట 2టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో నిందితుడు చెరుకూరి లక్ష్మయ్య (వయస్సు 40సం., బుడబుక్కల కులం, నరసరావుపేట) తన స్వంత కూతురి పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు రుజువై, గుంటూరు( పి ఓ సి ఎస్ ఓ) కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.2000/- అపరాధ రుసుం విధించింది. ఈ కేసును సకాలంలో దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన నరసరావుపేట 2టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సిబ్బందిని, కోర్టు మానిటరింగ్ వ్యవస్థను జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐ పి ఎస్ అభినందించారు. ఆయన ఆదేశాల మేరకు ట్రైల్ మానిటరింగ్ చేపట్టి డి ఎస్ పి కె. నాగేశ్వరరావు పర్యవేక్షణలో, సీఐ హైమారావు నాయకత్వంలో పోలీసు అధికారులు సమగ్ర సాక్ష్యాధారాలతో కేసు న్యాయస్థానంలో. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని న్యాయపరంగా సమర్థవంతంగా వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బర్కత్ అలీ ఖాన్ కృషిని ఎస్పీ ప్రశంసించారు.

## నేడు ఎమ్మెల్యే ఆనందబాబు చే నూతన పెన్షన్ల పంపిణీ

**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై, 31:**

మండల పరిధిలో నూతనంగా ప్రభుత్వం చే మంజూరు కాపాడిన నూతన పింఛన్లను వేమూరి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం గం 9-00 లకు భట్టిప్రోలు గ్రామంలో నూతనంగా మంజూరైన 36 మందికి రథం సెంటర్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమీపంలో జరగనున్న సభలో కొత్తగా మంజూరైన వితంతు పెన్షన్లు పంపిణీ జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమమునకు భట్టిప్రోలు మండలం, భట్టిప్రోలు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రద మొ నర్చవలసిందిగా సాయిబాబా కోరారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

**-రాష్ట్ర ముఖ్యమంత్రి ఆగస్టు రెండవ తేదీన ప్రారంభించనున్న అన్నదాత సుఖీభవ**

**-పీఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవంపై చర్చించి జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.**





**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 31:**

గురువారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ఇతర అధికారులతో కలిసి అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కలెక్టరేట్ నుంచి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పలు జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆగస్టు రెండవ తేదీన ప్రారంభించనున్న అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవంపై చర్చించి జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టిజిఎస్), నీటి వనరుల పునరుద్ధరణ, మరమ్మతులు తదితర అంశాల పురోగతిపై కలెక్టర్లతో చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు మనోహర్ రావు, జె జ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నటరాజన్, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్, పశు సంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, మార్క్ఫెడ్ డీఎం మురళీ కిషోర్, మార్కెటింగ్ ఏడి నిత్యానంద్, సిపిఓ ఎస్ భీమరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# చేనేతను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## రాష్ట్ర చేనేత జన సమాఖ్య -జాండ్రపేటలో చేనేత కార్మికుల ర్యాలీ






**చీరాల,పెన్ పవర్,జులై 31**

జూలై 31 నీ చేనేత దినోత్సవంగా అధికారికంగా ప్రకటించాలని జాతీయ చేనేత నాయకులు డాక్టర్ మాచర్ల మోహన్ రావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం ఉదయం చీరాల మండలం జాండ్రపేటలోని శ్రీ చౌడేశ్వరి దేవాంగ కళ్యామండపంపంలో రాష్ట్ర చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత వర్క్ షాప్ లో పాల్గొని ఆయన ప్రసంగించారు. 1921 లో చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వర్తక వ్యాపార కేంద్రమైన కలకత్తాలోని ఎలిఫెంట్ స్టోన్ బిల్డింగ్ వద్ద విదేశీ మాంచెస్టర్ వస్త్రాలను, స్వదేశీ పవర్ లూమ్ మిల్ వస్త్రాలను దహనం చేసి జాతీయ చేనేత ఉద్యమాన్ని ఉధృతం చేయాలని మహాత్మా గాంధీ పిలుపునిచ్చారని మాచర్ల మోహన్ రావు గుర్తు చేశారు.చేనేత పరిశ్రమకు గొడ్డలి పెట్టు లాంటి జి.ఎస్.టి వలన తీవ్ర మార్కెట్ సంక్షోభం ఎదుర్కొంటున్న చేనేత పరిశ్రమపై ప్రస్తుతం ఐదు శాతం గా ఉన్న జీఎస్టీ వచ్చే సెప్టెంబర్ నుండి 12 శాతం జీఎస్టీ పన్ను పెంచుతున్నట్టుగా జీఎస్టీ కౌన్సిల్ బహిరంగంగా ప్రకటించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమపై సవతి తల్లి ప్రేమను చూపడం లాంటిదని మోహన్ రావు పేర్కొన్నారు. రాష్ట్రం ప్రస్తుతం లో చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో కనీసం 1000 కోట్లు నిధులు కేటాయించి చేనేత కార్మికులకు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు ఆ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవన వీర నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వందలాది మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొంగ నిద్ర పోతున్నాయని, చట్టబద్ధంగా ఆత్మహత్యకు పాల్పడిన బాధిత చేనేత కుటుంబాలకు అందజేయవలసిన నష్టపరిహారం 5 లక్షల రూపాయలు తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చేనేత పరిశ్రమపై ఉన్న జీఎస్టీ రద్దు చేయకపోవడం వలన చేనేతకు మూలాధారమైన నూలు (కాటన్, సిల్క్, జరీ) ధరలు అసాధారణంగా పెరగటం వలన చేనేత ఉత్పత్తి మందగించి కార్మికులకు పని దినాలు తగ్గిపోవడంతో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని మాజీ దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుడు గుత్తి సదాశివరావు మాట్లాడుతూ సాంప్రదాయ ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొంటున్న చేనేత కార్మికుల కుటుంబాలు చేనేత పరిశ్రమను సంక్షోభం నుంచి కాపాడుకోవడానికి జరుగుతున్న పోరాటాలలో భాగస్వాములు కావడం ద్వారానే పరిష్కారం లభిస్తుంది అన్నారు. ఈ సమావేశంలో చేనేత నాయకులు దామర్ల శ్రీకృష్ణ, సిపిఐ నాయకులు బత్తుల శామ్యూల్, ఫెడరేషన్ నాయకులు ఊటుకూరు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి చుండూరు వాసు, చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి నాయకులు శీలం రవికుమార్ తదితరులు ప్రసంగించారు. చేనేత పరిరక్షణ ర్యాలీ దేశాయిపేట నుండి జాండ్రపేట వరకు రాష్ట్ర చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో చేనేత పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. చీరాలలోచేనేత పార్క్ ఏర్పాటు చేయాలని, చేనేత వృత్తి భద్రత కల్పించాలని, చేనేత ఉత్పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, తక్షణమే చేనేత పై జీఎస్టీ ఎత్తివేయాలని, చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని చేనేత కార్మికులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవన హేమ సుందర రావు, గుంటూరు మల్లికార్జున్, సజ్జా శ్రీనివాసరావు, వావిలాల దాశరధి, మునగాల వెంకటేశ్వర్లు, ఓరుగంటి రెడ్డి రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మేడిపోయిన వెంకటరెడ్డి తదితరులు ర్యాలీకి నాయకత్వం వహించారు.

## గుంటూరు ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం ఎన్నికలు. సెక్రటరీ, పదవికి దామ మహేష్ నామినేషన్



**పెన్ పవర్, గుంటూరు, జులై.31**

ఆగస్టు 1వ తేదీ వరకు స్టేడియం ప్రాంగణంలో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనుంది. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అభ్యర్థులు రంగంలోకి దిగుతున్నారు. దామ మహేష్ నామినేషన్ కార్యక్రమానికి ఆయన మద్దతుదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.మహేష్ అభ్యర్థిత్వానికి వారంతా సంపూర్ణ మద్దతు ప్రకటించారు. స్టేడియం పాలకవర్గ ఎన్నికలు ఈసారి అత్యంత ఆసక్తికరంగా మారాయి. అభ్యర్థుల పనితనం, ప్రజాదరణతో పాటు క్రీడాభివృద్ధిపై వారికున్న విజన్ ఈ ఎన్నికల్లో కీలకంగా మారనుంది. ప్రముఖులు పోటీకి రంగంలోకి దిగుతుండటం, అభ్యర్థులకు మద్దతు ఇచ్చేందుకు సభ్యులు ఉత్సాహం చూపిస్తుండటం చూస్తే ఎన్నికల వేడి మొదలైందని స్పష్టమవుతోంది.

## వెల్లటూరు పాఠశాలలో ప్రాజెక్టు వర్క్







**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై, 31:**

భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రాజెక్ట్ వర్క్ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అరుణ కుమారి తెలిపారు.గురువారం పాఠశాలలో ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు వర్క్ లో భాగంగా ఏడో తరగతి విద్యార్థిని,విద్యార్థులచే సూర్య కుటుంబం అనే ప్రాజెక్టును విద్యార్థులచే నిర్వహించబడిందన్నారు. గ్రహాలుగా,సూర్యుడిగా వాటి యొక్క పనితీరును కళ్ళకు కట్టినట్లుగా విద్యార్థిని విద్యార్థులు వివరించడం జరిగిందని,ప్రాజెక్ట్ వర్క్ వల్ల విద్యార్థిని విద్యార్థుల్లో సమిష్టి కృషి,సహకార భావం, విద్యార్థుల్లో పెంపొందుతుందని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.ఈ ప్రాజెక్టు ను విజయవంతం చేయడంలో శిక్షణ ఇచ్చిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నక్కా వెంకటేశ్వర్లు,ఎస్టేట్ బాబు,శివరామకృష్ణ, కుటుంబరావు, వెంకటస్వామి, శైలజ,ఆశాలత,తదితరులు పాల్గొన్నారు.

## మండల వీఆర్వో సంఘం అధ్యక్షులుగా కాళీ కృష్ణ

**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై, 31**



భట్టిప్రోలు మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులుగా భట్టిప్రోలు వీఆర్వో గా పనిచేస్తున్న పెనుమూడి కాళీకృష్ణ ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికలలో సంఘం గౌరవ అధ్యక్షులుగా సిహెచ్ పుల్లయ్య ఎన్నిక కాగా,కార్యదర్శి సిహెచ్ రవి,మహిళా కార్యదర్శిగా ఎన్ లక్ష్మి, కోశాధికారిగా ఎల్ సురేష్ లు ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు వీఆర్వోలు,మండల రెవెన్యూ కార్యాలయం సిబ్బంది అభినందించారు.

# పల్నాడు జిల్లా క్రీడాభివృద్ధికి బాటలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 31**




పల్నాడు జిల్లాలో జూడో అసోసియేషన్ ఏర్పాటుతో క్రీడాభివృద్ధికి బాటలు వేశారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం ఒక ప్రకటనలో అన్నారు. స్థానిక వినుకొండ రోడ్లోని జూపల్లి స్ప్రెసెస్ రెసిడెన్షియల్ లో పల్నాడు జిల్లా జోడో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. అంతేకాకుండా ఎటువంటి ఇంటర్వ్యూ, వ్రాత పరీక్ష లేకుండా క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో అవకాశం కల్పించారని అని కోరారు. ఇది జూడో క్రీడ ఒలింపిక్స్ క్రీడలకు నామినేట్ అయిన క్రీడని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పల్నాడు జిల్లా క్రీడా శాఖతో అనుసంధానమై విద్యార్థులను క్రీడల పట్ల ఆసక్తి పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు. పల్నాడు, గుంటూరు జిల్లాల ఉమ్మడి క్రీడాధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ, కుల మతాలకతీతంగా ప్రోత్సహించే ఏకైక శాఖ క్రీడా శాఖ అని అన్నారు. నూతనంగా ఎన్నికైన పలనాడు జిల్లా జూడో అసోసియేషన్ కార్యవర్గం క్రీడలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జూడో రాష్ట్ర అధ్యక్షులు గణేష్ సుబ్బారావు, సీఈఓ నామిశెట్టి వెంకట్ లు మాట్లాడుతూ, జూడో క్రీడ భారతదేశంలో 20వ శతాబ్దం మధ్య భాగంలో, ముఖ్యంగా 1950లలో ప్రవేశించిందని. ఈ క్రీడ జపాన్లో జిగోరో కానో చే 1882లో స్థాపించబడిన ఆధునిక మార్షల్ ఆర్ట్, భారతదేశంలో మొదటగా కొన్ని పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా సైనిక మరియు పోలీసు శిక్షణ కేంద్రాల ద్వారా పరిచయం చేయబడిందని అన్నారు. 1960లలో, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (జె ఎఫ్ ఐ ) ఏర్పాటుతో ఈ క్రీడ వ్యవస్థీకృత రూపం సంతరించుకుంది. (జె ఎఫ్ ఐ) 1965లో అధికారికంగా స్థాపించబడి, జూడోను దేశవ్యాప్తంగా ప్రోత్సహించడానికి కృషి చేసింది. జూడో భారతదేశంలో విస్తరణకు (జె ఎఫ్ ఐ ) కీలక పాత్ర పోషించింది. 1970ల నాటికి, జూడో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని క్రీడా సంఘాల ద్వారా పాఠశాలలు, కళాశాలలు మరియు క్రీడా క్లబ్‌లలో వ్యాప్తి చెందింది. దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, మరియు కోల్‌కతాలలో జూడో శిక్షణ కేంద్రాలు స్థాపించబడ్డాయి. 1988లో జూడో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐ ఓ సి) ద్వారా ఒలింపిక్ క్రీడగా గుర్తింపు పొందడంతో, భారతదేశంలో దాని ప్రజాదరణ మరింత పెరిగింది. జాతీయ, రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లు, జూడో శిక్షణా కార్యక్రమాలు, మరియు అంతర్జాతీయ పోటీలలో భారత క్రీడాకారుల పాల్గొనడం ద్వారా ఈ క్రీడ విస్తరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా వంటి ప్రాంతాల్లో కూడా స్థానిక అసోసియేషన్లు ఏర్పాటై, జూడోను గ్రామీణ స్థాయిలో ప్రోత్సహించడం ప్రారంభమైంది. కులం, మతం, లింగ భేదాలకు అతీతంగా క్రీడ ద్వారా సామాజిక సామరస్యాన్ని పెంపొందించడం అని అన్నారు. (జె ఎఫ్ ఐ ) ఆధ్వర్యంలో రాష్ట్ర మరియు జిల్లా అసోసియేషన్లు క్రీడా నియమాలను రూపొందించడం, క్రీడాకారులను ఎంపిక చేయడం, మరియు క్రీడా కార్యక్రమాలను సమన్వయం చేయడం వంటి లక్ష్యాలను పెట్టుకుందన్నారు. నూతన కార్యవర్గం ఎన్నిక పల్నాడు జిల్లా బ్యూరో అసోసియేషన్ అధ్యక్షులుగా పసుపులేటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కొప్పుల పార్వతి, జనరల్ సెక్రెటరీ కొప్పుల నరసింహారావు, జాయింట్ సెక్రటరీ బి బాలమురళీకృష్ణ మరియు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని వాగ్దేవి విద్యాసంస్థల అధినేత రాయల శ్రీనివాసరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కపిలవాయి విజయ్ కుమార్, సంజీవరావు, బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యంగా శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 31**

నరసరావుపేట పట్టణం 32వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం నరసరావుపేటలో జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో అభివృద్ధి అనేది కనబడలేదని, నరసరావుపేటలో కాలువల పూడికలు కూడా తీయకపోవడం గమనించదగ్గ విషయం అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాలనపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులపై అప్పట్లో అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం పేదరిక నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తోందని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రతి రైతుకు “అన్నదాత సుఖీభవ అందించేందుకు కృషి చేస్తామన్నారు. నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి మరింత నిధులు తీసుకొచ్చి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. వార్డులో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసిన ఆయన, ప్రజల సమస్యలను స్వయంగా మై టి డి పి యాప్ ద్వారా నమోదు చేసి, వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ , వార్డు టీడీపీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిషన్ గ్రీన్ గుంటూరు లోగో డిజైన్లు అందించేందుకు మరో 5 రోజులే గడువు..కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, జులై.31**


గుంటూరు నగరపాలక సంస్థ స్వచ్ఛ గుంటూరు – క్లీన్ గుంటూరు కాన్సెప్ట్ లో మిషన్ గ్రీన్ గుంటూరు నినాదంతో లోగో డిజైన్ల కోసం నగర ప్రజలు, స్టేక్ హోల్డర్స్, విద్యార్థులు, వివిధ సంస్థల నుండి డిజైన్ల ఆహ్వానానికి విశేష స్పందన లభిస్తుందని, అయితే లోగోలను ఏఐ టెక్నాలజీతో కాకుండా వ్యక్తిగత నైపుణ్యం కు పదును పెట్టి, గుంటూరు నగరాన్ని ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించి ఆగస్ట్ 5వ తేదీలోపు జిఎంసి వాట్సఅప్ నం. 9849908391 కు లేదా జిఎంసి మెయిల్ ఐడి కి పంపవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ హిత గుంటూరే లక్ష్యంగా పచ్చదనం పెంపు కోసం ఈ సీజన్ లో 5 లక్షల మొక్కలు నాటడం, పారిశుధ్య పనులలో మెరుగుదల, వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి తీసుకోవడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం, నగరంలోకి వచ్చే ప్రధాన మార్గాలు, జంక్షన్లు, ఐలాండ్స్, పార్క్ లు, డివైడర్లపై పచ్చదనం పెంపు వంటి చర్యలు పగడ్బందీగా తీసుకుంటున్నామని, అందులో భాగంగా చేపట్టిన మిషన్ గ్రీన్ గుంటూరుని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఆకర్షణీయమైన డిజైన్ తో కూడిన లోగో కోసం ప్రజలు, విద్యార్థులు, స్టేక్ హోల్డర్స్ నుండి డిజైన్ లు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తి కల్గిన వారు తాము రూపొందించిన లోగో డిజైన్ ను సెల్ఫ్ డిక్లరేషన్, పేరు, ఫోన్ నంబర్ వంటి వివరాలతో ఆగస్ట్ 5వ తేదీలోపు పంపవచ్చని తెలిపారు. డిజైన్లను జిఎంసి ఏర్పాటు చేసిన కమిటి ద్వారా పరిశీలించి, ఉత్తమ డిజైన్ ను ఎంపిక చేసి, వారికి నగదు బహుమతితో పాటు జిఎంసి ప్రశంసా పత్రాన్ని కూడా అందిస్తామన్నారు.

## వైద్యపరంగా సాయమందించండి

### వైద్యులతో సమావేశమైన ఎమ్మెల్యే నసీర్.

**పెన్ పవర్, గుంటూరు, జులై.31**

బంగారు కుటుంబాలకు అందించే చిన్న సాయమైనా అది వారి జీవన పురోభివృద్ధికి బాసటగా నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం పీ-4 కార్యక్రమానికి సంబంధించి మార్గదర్శకులను గుర్తించేందుకుగాను మునిసిపల్ అడిషనల్ కమిషనర్ ఓబులేశుతో కలిసి నగరంలోని వివిధ కార్పొరేట్ హాస్పిటల్స్ వైద్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 25 వేల బంగారు కుటుంబాలను గుర్తించామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచడమే పీ-4 లక్ష్యమని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో దేశానికే రోల్ మోడల్ గా నిలువబోతోందని పేర్కొన్నారు. ఇలాంటి మహత్తర విజనరీ కార్యక్రమంలో తమ వంతు సాయమందించే అవకాశం రావడం అదృష్టమన్నారు. నిరుపేద కుటుంబాలకు కేవలం ఆర్థికంగానే సాయం అందించాల్సిన అవసరం లేదని, వైద్య పరంగా చేయూతనివ్వడం కూడా పీ-4లో భాగమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు వైద్యుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా ఆర్థిక అంతరాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో ఇన్వెస్టర్ శరెమని వేడుకలు

**శ్రీ కాళహస్తి పెన్ పవర్ , జులై 31 :**

శ్రీకాళహస్తి, పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా శరెమని వేడుకలు నిర్వహించారు.విద్యార్థులలో పాఠశాల వయస్సు నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించడం కోసం ప్రతి సంవత్సరం పాఠశాల క్యాబినెట్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతున్నదనీ ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులను ప్రకటిస్తూ బ్యాడ్జెస్ ప్రధానం చేయడమే ఇన్వెస్టర్ శరెమని అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పి కే.నరసింహమూర్తి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే నీతి నిజాయితీ లతో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తయారవ్వాలని తెలిపారు.ప్రిన్సిపల్ రూపాదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ముఖ్యపాత్రను పోషిస్తున్నాయని తెలిపారు. డిఎస్పి , ప్రిన్సిపల్ గెలుపొందిన విద్యార్థులకు బ్యాడ్జెస్ ఇవ్వడం జరిగింది. గెలుపొందిన వారు



మార్చ్ ఫస్ట్ నిర్వహించి ప్రతిజ్ఞను చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపల్ విచ్చేసిన అతిథి డిఎస్పికి శాలువాను కప్పి సత్కరించి



గ్రీన్ ఇండియా మిషన్ లో భాగంగా మొక్కను ఇవ్వడం జరిగింది. ఏజీఎం సురేష్ మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ త్రివేణి, ఇన్చార్జిలు కల్పన,శ్రీహరి, ఏవో సురేష్ రెడ్డి మరియు హౌస్ మాస్టర్స్ సుబ్రహ్మణ్యం భాను సునీల్ తాజ్,పిటి మేఘన పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్ల పని భారం తగ్గించండి

### అంగన్వాడి వర్కర్స్- అండ్ హెల్పర్స్ యూనియన్






**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 31**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట,తడ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల నందు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ కలసి మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినత పత్రం ఇచ్చి,నిరసన తెలియజేశారు. అంగన్వాడి వర్కర్లకు ఇప్పటికే పని భారం ఎక్కువగా ఉందని, ఫోన్లలో రకరకాల సర్వేలతో, రకరకాల పనులతో పిల్లలకు చదువు చెప్పే సమయం లేకుండా పోతుందని, అదనంగా ప్రతినెల 1వ తేదీ ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కూడా మమ్మల్ని ఇవ్వమనడం దారుణంగా ఉందని తెలిపారు. మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతానికి ఆగస్టు నెల ఒకటో తేదీ మాత్రమే పెన్షన్ పంపిణీ చేస్తామని అటు తర్వాత నుంచి మేము పెన్షన్ ఇవ్వమని తెలిపారు. పై కార్యక్రమంలో సూళ్లూరుపేట ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఎం హైమావతి, సిఐటియు నాయకులు కే లక్ష్మయ్య, సిహెచ్ సుధాకర్,మరియు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## ఎంవిఆర్ డిగ్రీకాలేజీలో బజాజ్ ఫిన్సర్వర్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్







**పలమనేరు, పెన్ పవర్, జులై 31**

గంగవరం మండల కేంద్రంలోని ఎంవీఆర్ డిగ్రీ కళాశాల నందు కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా బజాజ్ ఫిన్ సర్వ్ సంస్థ డిగ్రీవిద్యార్థులకు గత నెలరోజులుగా జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం గురువారం తో పూర్తి అయినట్లు ప్రోగ్రామ్ ఇన్చార్జి రామకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బజాజ్ ఫిన్ ప్రోగ్రామ్ ద్వారా బ్యాంకింగ్,ఇన్సూరెన్స్, కమ్యూనికేషన్లతో పాటు స్కిల్ లో తమ కంపెనీ నిపుణులు అవగాహన కార్యక్రమం 96 గంటల పాటు జరిపినట్లు తెలిపారు.విజయవంతంగా శిక్షణా కార్యక్రమం పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం ఉంటుదన్నారు. విద్యార్థులకు ఈ కార్యక్రమం మా కెరీర్ కి చాలా ఉపయోగకరంగా ఉందని,ఈ అవకాశాన్ని అందించిన కళాశాల కరెస్పాండెంట్ ఎంవీఆర్ రెడ్డి,ప్రిన్సిపాల్ లక్ష్మిసుధ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.శిక్షణ అందించిన నిపుణులు సుబాష్,శ్రీకృష్ణ, రామక్రిష్ణ,రాధాకృష్ణలకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి కామిరెడ్డి



**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 31**

తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలం. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనలో భాగంగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంలో వైఎస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి వెంట పెళ్ళాకూరు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వారాంతపు లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జరగాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు,పెన్ పవర్,జులై 31**

వారాంతపు లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జరగాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పూతలపట్టు,జీడినెల్లూరు నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్టీఆర్ హౌసింగ్ గృహ నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులు, డిఈలు,ఏఈలు,పిఆర్ ఏఈ లతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ దశలలో ఉన్న గృహాలను,లేఅవుట్లను ప్రతిరోజు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించాలని ఆదేశించారు.రోజువారీ లక్ష్యాలు పెట్టుకొని పని చేయాలని, పురోగతి సాధించాలని సూచించారు.లబ్దిదారులను ప్రోత్సహించి నిర్మాణాల్లో ఆశాజనక ఫలితాలు సాధించాలని చెప్పారు. విద్యుత్, తాగునీరు,డ్రెయిన్లు, అప్రోచ్ రోడ్లు వంటి సాముదాయక మౌలిక వసతుల కల్పనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గుత్తేదార్లతో మాట్లాడి పనుల్లో జోరు పెంచాలని చెప్పారు.పేస్ అథెంటికేషన్,స్టేజ్ అప్డేషన్ ప్రక్రియలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్ధిదారులు తెలియజేయాలని చెప్పారు.ప్రతి ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ నెలకు రెండు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని ఆదేశించారు.అదే విధంగా నెలకు నాలుగు ఇళ్ల వివిధ దశలలో ఉన్న ఇళ్ల నిర్మాణం పనులు పురోగతి సాధించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్దిదారులు తెలియజేయాలని చెప్పారు.వివిధ లేఔట్ లలో పలు సమస్యలపై ఆరా తీశారు.అప్రోచ్ రోడ్డు కొరకు,విద్యుత్ సౌకర్యం కొరకు,త్రాగు నీటి కొరకు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నాకు నివేదికలు అందజేసిన నిధులు మంజూరు చేయడం జరుగు తుందని తెలిపారు. హౌసింగ్ నిర్మాణాల గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. హౌసింగ్ అక్కర్లేని లబ్ధిదారుల జాబితాను హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎస్సీ,బీసీ వర్గాల వారికి రూ.50వేలు,ఎస్టీలకు రూ.75వేలు ప్రభుత్వం అందిస్తున్న అదనపు సాయంపై మరింత అవగాహన కల్పించాలన్నారు. పూతలపట్టు నియోజకవర్గం సంబంధించి 10,348 ఇళ్ళు మంజూరు కాగా ఇందులో రూ.14.20 కోట్ల ఖర్చుతో 7,896 ఇళ్లు పూర్తయినవని, 2217 గృహాలువివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.

జులై నెలకు సంబంధించి 35 గృహాలు స్టేజ్ కన్వర్షన్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం కింద 863 మందికి 2.19 కోట్ల ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని తెలిపారు.జీడినెల్లూరు నియోజకవర్గానికి సంబంధించి 10,740 2 మంజూరు కాగా ఇందులో రూ.14.54 కోట్లతో 8,057 ఇళ్లు నిర్మాణాలు పూర్తికా బడి నాయని 2,454 ఇల్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.జులై నెలకు సంబంధించి 76 గృహాలు స్టేజి కన్వెన్షన్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు.అదనపు ఆర్థిక సహాయం కింద 1,191 మంది లబ్ధిదారులకు రూ.3 కోట్లు ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాలోకి జమచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ లు, రాఘవయ్య, యోగమత్యనాయుడు, హౌసింగ్ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రేక్స్ ఇండియా కంపెనీ సంప్‌లో పడి కార్మికుడు కార్మికుడు దుర్మరణం



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 31**

నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ లో ఉన్న బ్రేక్స్ఇండియా కంపెనీ సంప్ లో పడి ఓ కార్మికుడు దుర్మరణం పాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గుంటూరుకు చెందిన శ్రీరామ్( 25) బ్రేక్స్ ఇండియా కంపెనీలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నాడు.గురువారం కంపెనీలో పని చేసేందుకు వచ్చిన శ్రీరామ్ ప్రమాదవశాత్తు సంప్ లో పడిపోయాడు.సుమారు గంట తర్వాత తోటి కార్మికులు గమనించి అతనిని బయటకు తీసి నాయుడుపేట పట్టణం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు సూచించడంతో మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా బ్రేక్స్ ఇండియా కంపెనీలో ప్రమాద భరితంగా ఉన్న సంప్ పై ఎలాంటి బండలు ఏర్పాటు చేయకపోవడం వల్లే విధులు నిర్వర్తించడం కోసం వచ్చిన కార్మికుడు శ్రీరామ్ ప్రమాదవశాత్తు సంప్ లో పడి మృతి చెందారని కార్మికులు అంటున్నారు.కాగా మేనకూరు సెజ్ లోని పలు పరిశ్రమల్లో ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు అనేకమంది కార్మికులు మృతి చెందుతున్నారు.పరిశ్రమల యాజమాన్యాలు భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లే కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## ఆలయ భూమి పూజలో పాల్గొన్న టీడీపీ అధికార ప్రతినిధి

**వేటపాలెం,పెన్ పవర్,జూలై 31**

వేటపాలెం మండలం కటారివారిపాలెం గ్రామంలో సీతారాముల ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. రాములు వారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎప్పుడూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







## కీ.శే. కె.రాములు వర్ధంతి సందర్భంగా దోమ తెరలు, భోజనం ప్యాకెట్లు వితరణ



**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) 31**

కావలి పట్టణంలోని బుడంగుంట గిరిజన కాలనీలో గురువారం నెల్లూరు పట్టణ నివాసులు కీ శే కె.రాములు 31వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు కోడల్లు కె.శ్రీనివాసరావు-ఎన్ సి లలిత దంపతులు, మరియు డిల్లీలో నివాసం ఉంటున్న కె.కనకారావు-విజయలక్ష్మి దంపతుల సహకారంతో 30 పేద కుటుంబాలకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో దోమ తెరలు, భోజనం ప్యాకెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ ఖాధర్ బాషా మాట్లాడుతూ బుడంగుంట గిరిజన కాలనీలో నివసిస్తున్న గిరిజనులు ఎన్నో సంవత్సరాలుగా పూరి గుడిసెల్లో ఉంటూ జీవిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత శాసన సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి వీరి పరిస్థితిని గుర్తించి అందరికీ గృహాలను నిర్మిస్తూ ఉండటం గొప్ప విషయం అని తెలిపారు. ఇల్లు నిర్మిస్తున్న సందర్భంగా గిరిజనులంతా తమ పూరి గుడిసెలన పడేసి రోడ్డు మీద నివసిస్తున్న సందర్భంగా పిల్లలకు దోమలు కుట్టకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో నేడు కీ శే కె.రాములు జ్ఞాపకార్థంగా దోమ తెరలు , భోజనం ప్యాకెట్లు అందజేసిన దాతలు కె శ్రీనివాసరావు - యన్ సి లలిత,కె.కనకారావు- విజయలక్ష్మి దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు , షేక్ ఖాధర్ బాషా ,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

## పి4 కార్యక్రమంలో పేద కుటుంబాల అభివృద్ధికి సహాయపడాలి- మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా

**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 31**

జీరో పోవర్టీ-పి4 కార్యక్రమంలో చేరి,పేద కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు సహాయపడాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పిలుపునిచ్చారు.గురువారం మేనకూరు సెజ్ లోని పరిశ్రమల యజమానులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్‌ను సంపన్నం,ఆరోగ్యవంతం, ఆనందంగా మార్చుదాం! పి 4 కార్యక్రమం ద్వారా కుటుంబాన్ని దత్తత తీసుకోవడం,ఒక కుటుంబానికి దీర్ఘకాలిక మార్గదర్శకత్వం,ఆర్థిక సహాయం అందించి,వారిని స్వయం-సమృద్ధివైపు నడిపించడం,ఇందులో ఆర్థిక సహాయం కంటే ఎక్కువ ఉంటుందన్నారు.విద్య,ఉపాధి, మరియు ఆర్థిక స్థిరత్వంలో వారికి మార్గనిర్దేశం చేయడం ఉంటుందన్నారు. అవసరానికి నిధులు సమకూర్చడం,దీర్ఘకాలిక నిబద్ధత లేకుండా,వ్యక్తిగత, కుటుంబ లేదా గ్రామ స్థాయిలో ఒక నిర్దిష్ట అవసరాన్ని తీర్చడానికి ఒకేసారి ఆర్థిక సహాయం అందించడం.ఇందులో పిల్లల విద్య, చిన్న



వ్యాపారానికి మద్దతు ఇవ్వడం, లేదా గ్రామంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వంటివి ఉంటాయని వివరించారు. జరిగింది.ఈ కార్యక్రమంలో మేనకూరు సెజ్ కమీషనర్ డాక్టర్ కన్నలి తిరుపాల్,సెజ్ బిల్ కలెక్టర్ శ్రీనివాసులు,పలు కంపెనీల హెచ్ఆర్ లు పాల్గొన్నారు.